క్లుప్తంగా

టీజీజీబీ అసిస్టెంట్ మేనేజర్‌గా నరేష్‌నాయక్



మఠంపల్లి : ఆర్‌ఆర్‌బీ ఫలితాల్లో మఠంపల్లి మండలంలోని భీల్యానాయక్ తండాకు చెందిన బానోతు నరేష్‌నాయక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీజీబీ) అసిస్టెంట్ మేనేజర్‌గా ఎంపికయ్యాడు. నరేష్‌నాయక్ తల్లిదండ్రులు బానోతు బుజ్జి రవినాయక్‌లు గ్రామానికి సర్పంచ్, ఎంపీటీసీగా సేవలందించారు. రవినాయక్ కొంతకాలం క్రితం గుండెపోటుతో మృతిచెందడంతో బుజ్జి పిల్లలను చదివించింది. ఉద్యోగం సాధించిన నరేష్‌నాయక్‌ను బుధవారం మార్కెట్ మాజీ చైర్మన్ సాముల శివారెడ్డి, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, వేపలసింగారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ కుందూరు శ్రీనివాస రెడ్డి అభినందించారు.

గాయపడిన కార్మికుడికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు తురక చిన్న లింగయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీసీ అనుబంధ సంఘం) అధ్యక్షుడు గుంజ నరసింహారావు, ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ బుధవారం బాధితునికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బత్తుల సైదులు, తురక శ్రీను, పిట్టల అంజయ్య, ఎర్రమాద విద్యాసాగర్, తురక పెద్ద లింగయ్య, షేక్ లాలు, శేఖర్, గుంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న నాగానాయక్

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండాలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో దూపదీప నైవేద్యాల కోసం యువ నాయకుడు మాళోతు నాగానాయక్ బుధవారం రూ.20 వేల విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు టీషర్టులు అందజేశారు. గ్రామ కార్యదర్శి కిషన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు నాగానాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాయసెల్, మీనాసక్రియా, కోట్యా, కిషన్, మాజీఉపసర్పంచ్ సరస్వతి చంద్రు నాయక్, ఆలయ చైర్మన్ బద్యానాయక్, అర్చకులు పరుశురాం, అయ్యప్ప, శంకర్, కాలో, భూరో, రాంలా, రాజా, బాబు, హుస్సేన్, సుమన్, రమేష్ ఉన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



సీపీఎం మహాసభ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో దుగ్గి వేణు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, శీలం శ్రీను, యోనా, మురళి, వీరమల్లు, త్రివేణి, వెంకట నారాయణ, శంబయ్య, శ్రీను, వెంకన్న, వీర బాబు, శంబయ్య, వెంకటి, తిరపయ్య, వెంకటేశ్వర్‌నాయక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం ముకుందాపురం గ్రామానికి చెందిన దాసరాజు పెదలక్ష్మయ్య కుమారుడు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులు, అనాథలకు అన్నదానం నిర్వహించారు. చిన గాని ఉపేందర్, ఓర్సు హరిబాబు, నర్రా వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రావు, విజయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో న్యూఇయర్ వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బుధవారం ఉదయం ఇళ్ల ముందు మహిళలు రంగులతో ముగ్గులు అలంకరించారు. ఆలయాల్లో, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కోదాడ : కోదాడలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణం సందడిగా మారింది.

కొత్త సంవత్సరంలో ప్రజలు క్షేమంగా ఉండాలి

మునగాల : నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని మండల కేంద్రంలోని పెనుయేలు చర్చి వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆకాంక్షించారు. బుధవారం మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ కేంద్రంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సుదర్శనం దంపతులను పాస్టర్లు, క్రైస్తవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం క్రైస్తవుల కోసం ఆధ్యాత్మిక గీతాలు, పెనుయేలు గీతాంజలి అనే పాటల పుస్తకంతో పాటు న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షుడు జెజె.సామ్యేల్‌సన్, సంస్థ నాయకులు జె.ప్రభాకర్, ఎం.రాజేష్, జె.సామ్యూల్, ఉదయ్, ఎం.లూకా, కె.సుధాకర్, నేతానియల్, కరుణాకర్, గోర్షెన్‌రాజ్, సన్ని, మనోహర్, వినోద్, భాగ్యమ్మ, మాణిక్యమ్మ, కరుణమ్మ పాల్గొన్నారు.



చిలుకూరు : బేతవోలులో కేక్ కట్ చేస్తున్న అఖిల పక్ష నాయకులు



మఠంపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్‌ను శాలువాతో సన్మానించారు. మంచ్యాతండాలో గిరిజన యూత్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబునాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు సయ్యద్‌నిజామ్, మాజీ ఎంపీటీసీ సామేలు, నవీన్‌నాయక్, భాస్కర్‌నాయక్, కరీమ్, భీముడు, ఆదినారాయణరెడ్డి, దుర్గయ్యగౌడ్ తెల్లబాటి శ్రీనివాస్‌గౌడ్, నాగేశ్వరరావు, ఈశ్వర్‌నాయక్, రాముడు, గిరిజన యూత్ నాయకులు మాళోతు బాబు, నాగా, రాజా, మంగ్యా, రవి, దుబ్బా, శ్రీను, బాబు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా బుధవారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిలుకూరులోని చెన్నకేశవ ఆలయంలో పూజారి సిరికొండ అనంతకృష్ణమాచార్యులు, భక్తులు స్వామివారికి మంగళహారతులిచ్చి పూజలు చేశారు. చిలుకూరులోని కాలువ ఒడ్డున గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పూజారి రజినీకాంత్ ఆచార్యులు ఆధ్వర్యంలో సుదర్శన హోమం చేశారు.

మోతె : మండల వ్యాప్తంగా ప్రజలు బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తీరొక్క రంగులతో ఇళ్ల ముందు ముగ్గులు వేశారు. యువత కేక్ కట్ చేశారు.

మేళ్లచెరువు : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, పరిశ్రమల్లో ఉద్యోగులు, కార్మికులు కేక్ కట్ చేశారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిపారు. స్థానిక బేతెస్ద చర్చిలో స్థానిక నాగయ్య, జ్యోతి దంపతులు 20 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. యువత వేడుకలు జరుపుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మున్సిపాలిటీలోని శ్రీకోదండ రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పాలకవీడు : మండల కేంద్రంలోని చర్చిలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.



కోదాడ : ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలుపుతున్న కోదాడ డివిజన్ పోలీసులు



మఠంపల్లి : మంచ్యాతండాలో కేక్ కట్ చేస్తున్న యువకులు



చిలుకూరు : ఆలయంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న పూజారులు, భక్తులు



మునగాల : పెనుయేలు చర్చిలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



మునగాల : న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పాస్టర్లు



చిలుకూరు : చెన్నకేశవ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



నడిగూడెం : శ్రీ సాయి మందిరంలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ పురుషోత్తం, తదితరులు



నడిగూడెం : బేతెస్థ చర్చిలో దుస్తులు పంపిణీ చేస్తున్న జ్యోతి



మోతె : రావిపహాడ్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



పాలకవీడు : చర్చిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈనెల 13వ తేదీన జరిగే శ్రీగోదావేణుగోపాలస్వామి కల్యాణానికి రావాలని ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈవో లక్ష్మణరావులు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈమేరకు బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం శాలవాతో సన్మానించారు. వారి వెంట ఆలయ జూనియర్ అసిస్టెంట్ యరగాని కిరణ్‌కుమార్‌గౌడ్, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్ చార్యులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కాల్వపల్లితండాలోని సీయోను చర్చిలో క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న పాస్టర్లు, నాయకులు

మఠంపల్లి : మండలంలోని కాల్వపల్లితండా, పాత దొనబండతండాలో గల సీయోను మహిమ మినిస్ట్రీస్ మందిరాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీభరత్‌నాయక్, మాజీ సర్పంచ్ హనుమానాయక్, పాస్టర్లు ప్రభుదాసు, నతానియేల్, నాయకులు బాబునాయక్, శ్రీనునాయక్, రాంబాబు, నాగచైతన్య, నాగరాజు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో ప్రత్యేక పూజలు



అన్నదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

కోదాడరూరల్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అష్టోత్తరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాటరీ శ్రీధర్ మాలధారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించారు. నిర్వాహకులు శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ



నేరేడుచర్ల : బెరీయన్ బాప్టిస్ట్ చర్చిలో చీరలు పంపిణీ చేస్తున్న చైర్మన్, వైస్ చైర్ పర్సన్

నేరేడుచర్ల : నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని బెరీయన్ బాప్టిస్ట్ చర్చిలో పేద మహిళలకు చర్చి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరిత చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ వేమూరి నాగవేణి, నాయకురాలు మంజుల, సునంద, పాస్టర్ రిడ్జోస్ తదితరులు ఉన్నారు.

జానలదిన్నెలో దుస్తులు అందజేత

మండలంలోని జానలదిన్నె గ్రామంలో గ్రామ పంచాయతీలో ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను బుధవారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి సన్మానించారు. అనంతరం దాత రావులపల్లి ప్రసాద్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు గుండెబోయిన లింగయ్య, అమ్మనబోయిన సోమయ్య, దుర్గయ్య, మౌనిక, వెంకన్న తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



అభయాంజనేయస్వామి ఆలయంలో తిరుప్పావై పఠిస్తున్న పూజారులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం పట్టణంలోని అభయాంజనేయ స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మూలమూర్తులకు పంచామృతాలు, పంచ సూక్తాలతో పూజలు చేశారు. పాశుర పఠనం గావించారు. కార్యక్రమంలో పూజారులు, అధికారులు, పాలవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్ పంపిణీ



పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో బుధవారం చీదెళ్ల సుధాకర్ దాతృత్వంతో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యవర్గ సభ్యులు కె. పాపారావు, వి.కొండలు, వెంకటేశ్వర్లు, రామనరేష్ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి పల్లకీసేవ



గోదాదేవికి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆంగ్లనామ సంవత్సర పూజా కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, సేవాకాలం, ఆరాధన, మంగళాశాసనం, గోదాదేవి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, ఆరగింపు, అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివార్లకు పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు జరగబోయే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం (సీపీఎం అనుబంధ సంఘం) జిల్లా నాయకుడు పాతూరి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్లలో సీపీఎం రాష్ట్ర మహాసభల వాల్ రైటింగ్‌ను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న, నన్నెపంగ సైదులు, గురువయ్య, మిరియాల శ్రీను, కోటయ్య తదితరులు ఉన్నారు.

పీఆర్‌సీ ప్రకటించాలి



నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న రిటైర్డు ఉద్యోగులు, ఉపాధ్యాయులు

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు ఇవ్వాల్సిన డీఏలు, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు, రిటైర్డు హెచ్‌ఎం.యాదగిరి కోటయ్య కోరారు. బుధవారం మఠంపల్లిలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బేత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారందరిని రెగ్యులరైజ్ చేయాలని, నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఎవరైన కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.25 లక్షలు, దహన సంస్కారాలలకు రూ.30 వేలు చెల్లించాలని అన్నారు. సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సీపీఐ జిల్లా సమితి నాయకులు అమరావరపు పున్నయ్య, నాయకులు వెంకట్, నూతనగంటి నరసమ్మ తదితరులు ఉన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు శుభాకాంక్షల వెల్లువ



మంత్రి ఉత్తమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ డీఈ వెంకటకిష్టయ్య, తదితరులు

హుజూర్‌నగర్ : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి ఉత్తమ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం హుజూర్‌నగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌ను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, విద్యుత్ డీఈ వెంకటకిష్టయ్య, ఏడీఈ సక్రూ, ఇతర అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పలువురు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న 13, 14 వార్డు ప్రజలు

కోదాడరూరల్ : పట్టణంలోని నయానగర్‌లో గల 13, 14 వార్డుల ప్రజలు తమ్మరలోని మామిడి తోటలో బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పలు వృత్తుల్లో ఉన్న రెండు వార్డుల ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పేద వృద్ధురాలి అంత్యక్రియలకు సహకారం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 24 వార్డుకు చెందిన పేద వృద్ధ మహిళ కె.బాలమ్మ బుధవారం మృతి చెందింది. ఈ విషయాన్ని యడ్ల విజయ్, ఎలుక సోమయ్యలు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో బాలమ్మ అంత్యక్రియలు జరిపించారు.

లచ్చయ్య మృతి తీరని లోటు



లచ్చయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గరిడేపల్లి : నందిపాటి లచ్చయ్య మృతి సీపీఎంకు తీరని లోటని పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్ అన్నారు. బుధవారం గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో లచ్చయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల కమిటీ సభ్యులు నందిపాటి మట్టయ్య, మండవ సైదులు, రామ్ తిరపయ్య, మన్సూర్, వెంకటరెడ్డి, వెంకటప్పయ్య, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న దస్తగిరి

మునగాల : ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి కోరారు. బుధవారం మునగాల మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక ఇళ్లు నిర్మించే కార్మికులకే సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మోటార్ సైకిల్ హామీని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న పెండింగ్ క్లైమ్‌లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సంఘం మండల కార్యదర్శి నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్షుడు అల్లి నాగరాజు, సహాయ కార్యదర్శి కోల ఆంజనేయులు, సురభి రమేష్, ఎస్‌కే.జానీ పాషా, కనకయ్య, నరేష్, పుల్లారావు పాల్గొన్నారు.